నేటి దినపత్రిక
సూర్య
సోమవారం
22 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు
జిల్లా



# మారుతోన్న పార్టీల వైఖరి

## ఆయారాం.. గయారాంలకు చోటు నై..

**నేటి దినపత్రి సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ప్రధాన పార్టీల వైఖరి మారుతోంది..అధికారమే ఆలంభనగా చేసుకుని పార్టీలు మారుతోన్న ఆయారాం.. గయారాం.. నేతలకు పార్టీలలో చోటు లేదని టిడిపి అధినేత చంద్రబాబు తేల్చి చెప్పారు. ఎన్నికల సమయం వచ్చిందంటే చాలు ఏ పార్టీ అధికారంలోకి రానుందో ముందుగానే అంచనాలు వేసుకుని పార్టీ మారుతుంటారు. ఒక వేళ తాము అనుకున్న పార్టీ అధికారంలోకి రాకపోతే మళ్ళీ అధికారంలోకి

మిగతా 3వ పేజీలో



- జంపింగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన
- మండపేట బహిరంగ సభలో చంద్రబాబు
- ఎన్నికలంటేనే వస్తుంటారు..పోతుంటారు
- అధికారమే ఆలంబనగా పార్టీలు చేంజ్
- జంపింగ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- పార్టీ ఇన్‌చార్జిలకు సూచించిన చంద్రబాబు

**175 నియోజకవర్గాల సమగ్ర సమాచారం..స్థానిక నేతల అభిప్రాయాలు..మారుతోన్న పరిణామాలు.. అర చేతిలో అందరి జాతకాలు వెరసి మఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వినూత్నంగా చేపట్టిన 'స్పై' విజన్‌తో ప్రణాళిక బద్దంగా అభ్యర్ధులను ఖరారు చేస్తున్నాగా తెలుస్తోంది.ఎమ్మెల్యేలు, పార్టీ అగ్రనేతలకు సైతం తెలియకుండా చేపట్టిన వినూత్న వ్యూహరచన కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక కమిటీని రూపొంద్ఒంచుకుని గంటగంటకు సమాచారాన్ని తెప్పించుకున్నారు. వీటిలో పార్టీ నేతల జాతకాలతో పాటుగా ,ప్రత్యర్ధి పార్టీ నేతల బలాబలాలను పరిగణలోకి తీసుకున్నట్లుగా తెలుసోంది. వీటి ఆధారంగా అక్కడ ఎవరిని నియమించాలన్న దానిపై పూర్తి అవగాహనతో మార్పులు.. చేర్పులు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇందులో ఎమ్మెల్యే అభ్యర్ధులనే కాకుండా ఎంపి అభ్యర్ధులును కూడా పరిగణలోకి తీసుకున్నారు. విజయమే లక్ష్యంగా ప్రచార సరళిలో మార్పుతీసుకొస్తున్నారు.**

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**



# వార్ రూం... వ్యూహ రచన..!!

ఎన్నికలే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోనరెడ్డి వ్యూహం ఊహకందడంలేదు. 175 నియోజవర్గాల సమగ్ర సమాచారం. స్థానిక నేతల అభిప్రాయాలు, ప్రత్యర్ధి పార్టీల బలాబలాలు, మారుతోన్న రాజకీయ పరిణామాలు..గంటగంటకు నియోజకవర్గాల సమాచారం..రాష్ట్ర స్థాయిలో సమగ్ర ప్రణాళిక , వినూత్న ప్రచార సరళితో ఎన్నికల రంగంలోకి దిగటానికి అన్నీ అంశాలను ప్రాతిపధికగా తీసుకున్నారు. మొత్తం మీద గత రెండేళ్ళ నుంచి ఎవరీ తెలియకుండా నియోజకవర్గాల సమగ్ర సమాచారంరాన్ని 'స్పై' టీంతో నియోజకవర్గాలలో ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ 'జగన్‌టీం' నియోజకవర్గాల ఎవరు ఎక్కడ ఏం చేస్తున్నారు..ఏం మాట్లాడుతున్నారు..అనే అంశాలను కూడా తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఒక్క పీకే టీం ఇచ్చే నివేధకలే కాకుండా ఆయన సొంతంగా నియోజకవర్గాలలో ఏర్పాటు చేసుకున్న టీం కూడా నివేధికలు అందిస్తూనే ఉన్నట్లు సమాచారం అందుతోంది. స్థానిక ఎన్నికల దగ్గరనుంచి నియోజకవర్గంల సమాచారాన్ని గంటగంటకు తీసుకుంటున్న జగన్ అందుకుఅనుగుణంగా

మిగతా 3వ పేజీలో

- ఊహకందని జగన్ వ్యూహం
- వైసిపికి ప్రి సెగ్మెంటులో 'స్పై'రూం
- సీట్ల మార్పుపై మళ్ళీ రీ సర్వే
- గంటగంటకు సమాచార సేకరణ
- స్థానిక నేతల అభిప్రాయాలు
- సమస్థం వైసిపి నేతల జాతకాలు
- నియోజకవర్గంలో ప్రత్యర్ధుల బలాబలాలు
- ప్రచార సరళిలో వినూత్న మార్పులు
- అత్యంత పగడ్బంధీగా ఎన్నికల కసరత్తు

## చెరువులో దిగి నిరసన తెలిపిన అంగన్వాడీలు



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణంలోని సురేష్ మహల్ రోడ్ లోసమ్మె శిబిరం నేటికీ 41వ రోజులు కాగా సమ్మెలో  జల దీక్ష చేశారు . కార్యక్రమాన్ని వినుకొండ మండలంలోని విటమరాజు పల్లి గ్రామంలోని చెరువులో కార్యక్రమాన్ని నిర్వహించి నినాదాలు చేశారు జగన్ మమ్మల్ని నిండా ముంచేశారు అని చెరువులో దిగి దండం పెడుతూ నినాదాలు చేశారు .41 రోజులు గడిచిన ఇంతవరకు చెల్లించని ప్రభుత్వ వైఖరిని తప్పు పట్టారు జిల్లా అంగనవాడి ట్రెజరర్ ప్రసన్న మాట్లాడుతూ మా 22 సంవత్సరాలు సర్వీసులో ఇంత నిరంకుశమైన వైఖరి కలిగి ఉన్న ప్రభుత్వాన్ని మేము చూడలేదన్నారు ఏ ప్రభుత్వం అయినా ఒక వారం పని రోజులు రోడ్ల మీద ఉంటేనే అమ్మో అనుకుంటారు అలాంటిది 41 రోజులు చేసిన ఆమరణ నిరాహార దీక్షలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం ఇలాంటి వైఖరి ఏ ప్రభుత్వంలోనూ చూడలేదు అన్నారు ఈ కార్యక్రమంలో డి బీబులు ఎన్ కృష్ణకుమారి నిర్మల హరిత శ్రీదేవి నగరాజకుమారి తదితరులు హాజరై వారి వారి నిరసనలు వెల్లబుచ్చారు

## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే కాదు అన్నార్తుల ఆకలి తీరుస్తూన్న మల్లెల



చిలకలూరిపేట,మేజర్‌న్యూస్

ఆపదంటూ వచ్చినవారిని ఆదుకోవడమే కాదు  అన్నార్తుల ఆకలి తీరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు. చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో సుభానినగర్ వద్ద మల్లెల రాజేష్‌నాయుడు ఏర్పాటుచేసిన జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ ఎంతోమంది పేద, నిరుపేదలు, కార్మికులు, నిరాశ్రయులు, వృద్ధులు, వివిధ పనులమీద వచ్చినవారి ఆకలి తీరుస్తోంది.  ప్రతిరోజు మధ్యాహ్నం ఏర్పాటు చేస్తున్న ఈ ఉచిత భోజన క్యాంటీన్‌లో వందలాదిమంది నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని స్వీకరిస్తూ మల్లెల రాజేష్‌నాయుడు సేవాభావానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. షేక్ అమానుల్లా, షేక్ భాష, షేక్ ఫరీద్, షేక్ ఫిరోజ్, పటాన్ సుభాని, షేక్ సద్దాం, అక్రమ్, షేక్ మహబూబ్బ, షేక్ జిలాని, షేక్ కరిముల్లా  పలువురు యువత  ఆదివారం సేవలు అందించారు.

## ఘనంగా శ్రీరామ నామ సంకీర్తన



వినుకొండ, మేజర్‌న్యూస్

అయోధ్య లో 22వ తారీకు బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా  ఆదివారం విశ్వహిందూ పరిషత్ మరియు శంకర సత్సంగం, చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ,శంకరమఠం, పోలేరమ్మ గుడి వీరమ్మ గుడి రంగనాయక స్వామి గుడి దేవస్థానం గుండ్ల కమిటీల వారు పాల్గొని శ్రీ పుట్టాబత్తుని ఆంజనేయస్వామి దేవస్థానం వద్దనుండి నగరంలోని నాలుగు వీధుల గుండా రామనామ సంకీర్తన చేయటం జరిగినది . కార్యక్రమంలో 500 మంది భక్తులు పాల్గొన్నారు ప్రదర్శనలో రామనామంతో పాటు చిన్న పిల్లల కోలాటాలు మహిళా కోలాటాలు రేపు జరుగు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమమును భారీ స్క్రీన్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం శ్రీ పుట్ట భక్తుని ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర ఏర్పాటు చేస్తున్నారు అలానే పట్టణంలోని అన్ని రామాలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తు న్నారు కార్యక్రమంలో నగరంలో ఉన్న సత్సంగ ప్రముఖులు విహెచ్పి ప్రముఖులు దేవాలయ కమిటీ వారు పాల్గొన్నారు. పుట్టా బత్తుని ఆంజనేయస్వామి దేవస్థాన అధ్యక్షులు సనిశెట్టి. అప్పారావు, గుడిపాటి. బాలరావు, కన్నెగండ్ల. అనంత కోటేశ్వరరావు, కోట. సుధాకర్, తదితరులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

# సమాజమే ధ్యేయంగా పాటుబడిన వ్యక్తి కామ్రేడ్ వి.ఐ.లెనిన్

వినుకొండ, మేజర్‌న్యూస్

ధనికులు పేదలు అనే వ్యత్యాసాలు లేని కులమత వర్గ రహిత సమ సమాజ స్థాపన కోసం పాటుబడి శ్రామిక జన సామ్రాజ్యాన్ని స్థాపించిన మహోన్నత నేత కామ్రేడ్ లెనిన్ అని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ అన్నారు. ఆదివారం నాడు స్థానిక శివయ్య భవన్లో వి.ఐ లెనిన్ 100వ వర్ధంతి సందర్భంగా సిపిఐ వినుకొండ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కలియుగ స్వర్గధామంగా వెలుగొందిన కమ్యూనిస్టు రష్యా కు అధినేతగా మార్క్సిజమే మానవాళికి నిజమైన ప్రత్యామ్నాయమని రష్యాలో శ్రామిక జన సౌరభాన్ని సృష్టించి మార్క్సిజాన్ని లెని నిజంగా అమలుపరిచి కష్టజీవులు శ్రామిక ప్రజల శాంతి సౌఖ్యాల జీవనం కోసం పాటుపడిన మహోన్నతుడు కామ్రేడ్ లెనిన్ అని ఆయన అన్నారు. ఈనాడు పెట్టుబడిదారీ ప్రపంచంలో అనేక ఒడిదుడుకులు చోటు చేసుకుంటున్నాయని బడా పెట్టుబడిదారీ అయిన అమెరికా లాంటి సామ్రాజ్యవాద దేశాల్లో ఆర్థిక మాంద్యం ఏర్పడి



తలలు పట్టుకున్న నేతలు సైతం మార్క్సిజాన్ని అధ్యయనం చేశారని ఆయన అన్నారు. ప్రపంచ మానవాళి శాంతియుత సహజీవనం కోసం కుల మతాల కతీతంగా కష్టజీవులకు రెక్కలు ముక్కలుగా చేసుకునే శ్రమజీవులకు తగ్గ ఫలితం కోసం పోరు బాటయే సరియైన మార్గమని నిర్ణయించిన కమ్యూనిజం కోసం ప్రపంచం ఎదురుచూస్తోందని మనదేశంలో మతోన్మాద కులోన్మాద విధానాలు పెచ్చరిల్లిపోతున్నాయని అందుకనే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతూ దోపిడీ లేని వ్యవస్థ కోసం కష్టానికి తగిన ఫలితం కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికి భారత కమ్యూనిస్టు పార్టీ బాసటగా ఉంటుందని సమ సమాజ స్థాపన కోసం ప్రజాస్వామ్యం రాజ్యాంగ వ్యవస్థలను కాపాడుకొనుటకు కలిసివచ్చే లౌకిక రాజకీయ పార్టీలతో కలిసి పోరు బాటలో పయనిస్తుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో సిపిఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్ బాబు, నూజెండ్ల మండల కార్యదర్శి ఏ. పవన్ కుమార్, ఏఐవైఎఫ్ కార్యకర్తలు ఓర్సు శ్రీకాంత్ బత్తుల వెంకటేష్ జాను కే. మల్లికార్జున పొట్లూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోడి కత్తి శ్రీనుకు నాయ్యం చేయాలి: మద్దతుగా తెలుగు మహిళలు

చిలకలూరిపేట ,మేజర్‌న్యూస్

నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరసరావుపేట పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షు రాలు ఉదయశ్రీ  రావడం జరిగింది. ఈ సందర్భంగా కోడి కత్తి శ్రీను కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.తెలుగు మహిళలు విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడం కోసం తొలిమెట్టుగా తన చెల్లిని రెండో మెట్టుగా తనపై జరిగిన కోడి కత్తి డ్రామా కేసును పండించటం జరిగింది. ఆ నాడు అధికారం లో ఉన్న బాబుపై విమర్శలు చేశారు ఆ తర్వాత జగన్ అధికారం లోకి వచ్చిన మొదలు 4 సంవత్సరాలు దాటిన ఆ కేసులో సాక్ష్యం చెప్పడానికి రాకపోవడం



దేనికి దారితీస్తుందో చెప్పాలని ఇకనైనా కోడి కత్తి శ్రీను కు విముక్తి కలగాలని వారి తల్లి,అన్న నిరాహార దీక్ష చేస్తుంటే వారి తల్లికి షుగర్ లెవెల్స్ తగ్గిపోవడం జరిగినా కానీ ఈ జగన్మోహన్ రెడ్డికి చీమకుట్టినట్టు కూడా లేదని దళితుల పక్షపాతి అనీ చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి కి ఏమాత్రం ఆ అర్హత లేదు అని,గత ప్రభుత్వం లో నే అంబేద్కర్ స్మృతి వనం నిర్మించాలని చంద్రబాబు నాయుడు సంకల్పించారు అని,ఆ అంబేద్కర్ విగ్రహాన్ని జగన్మోహన్ రెడ్డి విజయవాడ లో ఆవిష్కరించడం జరిగింది. అంబేద్కర్ విగ్రహాన్ని తాకే అర్హత కూడా జగన్మోహన్ రెడ్డికి లేదని అంబేద్కర్ రచించిన ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుపరు స్తున్నారని ఈ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరిగిందని, రానున్న రోజుల్లో ఈ జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారని రానున్నది రామరాజ్యమని అన్ని వర్గాల ప్రజలు తెలుగుదేశం జనసేన కలిసిన ప్రభుత్వం రావాలని కోరుకుంటు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్య దర్శి షేక్ జరీనా సుల్తానా, నియోజ కవర్గ నరసరావుపేట పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఉద యశ్రీ, చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి పోపురి లక్ష్మీ, చిలకలూరిపేట పట్టణ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి రాయి పద్మ నియోజకవర్గ సభ్యురా లు వీర కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకుని మృతికి మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి ఘన నివాళి

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

అమరావతి మండలం, నరుకుళ్ళపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు చింకా మాధవరావు అనారోగ్య కారణంతో తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకొన్న నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ వారి నివాసానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్త కుటుంబానికి తెదేపా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు కంచేటి



సాయి, దండా నాగేంద్ర మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసేకరణలో "క్విడ్ ప్రోకో" జరగకుండా చూడాలి జొన్నలగడ్డ

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి లో మురుగునీటి శుద్ధి ప్లాంట్ కోసం జరిగిన భూసేకరణలో రాజకీయ నాయకులు వత్తిడులు, ప్రలోభాలు, ప్రజాధనం దుర్వినియోగం "క్విడ్ ప్రోకో" జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని జై భీమ్ రావ్ భారత్ పార్టీ(జీబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ సూచించారు. ఆదివారం సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ప్లాంట్ ఏర్పాటు కోసం పట్టణంలో 30 వ వార్డులో సర్వే నెంబర్ 77-2లో 24 సెంట్లు, 85-3 లో 2.24 ఎకరాలు, 87-బీ2 లో 1.52 ఎకరాలు మొత్తం నాలుగెకరాలు కొనుగోలు చేయాలని పురపాలక అధికారులు ఆలోచన చేశారన్నారు. వ్యవసాయ భూమి విలువ చూస్తే అక్కడ ఎకరం రూ.26 లక్షలు ఉండగా అదే నివాస గృహాల



నిర్మాణపరంగా చూస్తే ఎకరా రూ.46 లక్షలు చొప్పున ఉందన్నారు. అయితే అధికార పార్టీ నాయకుడు ఏకంగాఎకరాకు రూ.2.22 కోట్లు చొప్పున మార్కెట్ విలువ పెంచిచ్చి నాలుగెకరాలు రూ.8.88 కోట్లు కు కొనుగోలు చేసేందుకు గతేడాది కౌన్సిల్  అత్యవసర సమావేశంలో తీర్మాణం చేయించారని ఆయన ఆరోపించారు. ఈ భూసేకరణ అవకతవకాల పై మా పార్టీ, జనసేన పార్టీ నాయకులు కలసి జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ దృషికి తీసుకెళ్లి పోరాటం చేశామని చెప్పారు. వెంటనే ఆయన స్పందించి  సుమారు రూ.5 కోట్లు చెల్లించవచ్చనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారని తెలిసిందని  పేర్కొన్నారు. అయితే రైతులు ఈ ప్రతిపాదనలు ఒప్పుకోవటం లేదని రూ.7 కోట్లు చెల్లించాలని కోరుతున్నారని కలెక్టర్ ప్రభుత్వానికి కోరినట్లుగా తెలుస్తుందన్నారు. రూ.7 కోట్ల ప్రతిపాదనపై మరోమారు రైతులతో మాట్లాడి తగ్గించాలని జిల్లా అధికారికి, ఉన్నతాధికారులు సూచించినట్లుగా తెలుస్తుందని, వాస్తవానికి తొండలు కూడా గుడ్లు పెట్టటానికి ఇష్టపడని ఆ భూములకు కావాలని మార్కెట్ విలువలు పెంచి క్విడ్ ప్రోకో  ద్వారా అధికార పార్టీ నాయకుడు లబ్ధిపొందాలని చూస్తున్నారని చెప్పారు. ఈ ఆరోపణలు పై వాస్తవాలు బయటకు రావాలంటే సిట్టింగ్ జడ్జి, లోకాయుక్త  అధికారుల చే న్యాయ విచారణ జరిపి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

# వార్ రూం.. వ్యూహ రచన..!!

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకుని అనేక ఉపద్రవాలను నివారించగలిగారు. పార్టీలో జరుగతోన్న అంతర్గత కుమ్ములాటలు, అవి ఏవిధంగా జరుగతున్నాయి.. అనే అంశాలను కూడా జగన్ అధ్యయనం చేసినట్లు తెలుస్తోంది. ఒక వైపు పార్టీలో ఉండి ప్రత్యర్థులతో మిలాఖత్ అయిన విషయాలను కూడా ఆయన చేతుల్లో పెట్టుకున్నారు. జగన్ నియోజకవర్గాలలో వార్ వ్యూహాన్ని అమలు పరుస్తున్నారన్న విషయం ఇటీవలే అంతర్గతంగా మాటాల్డఉకుంటున్న సమయంలో వెలుగులోకి వచ్చినట్లుగా తెలుస్తోంది.ఈ విషయంలో టిడిపి కంటే ఆరు ఆకులు జగన్ ఎక్కువగా చదివారని విషయం తెలుసుకున్న రాజకీ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

**మార్పుల పై మళ్ళీ రీ సర్వే :**

గెలుపే లక్ష్యంగా అన్నీ సర్వేలను ప్రాతిపధికగా తీసుకుని సిటింగ్, మార్పులపై మళ్ళీ రీ సర్వే చేయాలని జగన్ నిర్ణయంచుకున్నట్లు సమాచారం అందుతోంది.ఇప్పటి వరకు నాలుగు లిస్టులను ప్రకటించిన వైసిపి ప్రతస్తు పరిస్థితిపై కూడా అంచనాలు వేస్తోంది. అందకు అనుగుననణంగా రీ సర్వే చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక జిల్లా నియోజకవర్గం సంబంధించిన నేతలను మరో జిల్లాకుపంపించడం, ఈ జిల్లా నేతలను మరో జిల్లాకు మార్చడంపై కూడా కొన్నఇ అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నట్లు అధిష్టానంకు సమాచారం అందజేశారు. దీంతో కొన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని రీ సర్వే నిర్వహించాలని భావిస్తున్నారు. ప్రయోగం విఫలమైతే ఫలితాలు తారుమారు అవుతాయన్న భావన కూడా సర్వే చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఇప్పటి వరకు 10 ఎంపి 60 అసెంబ&ఈల స్థానాలను ప్రకటించిన అధిష్టానం మళ్ళీ అన్నఈంటిపై రీ సరద్వే నిర్వహించాలని భావిస్తున్నారుపొకటి రెండు మినహా దాదాపుగా ప్రకటించినవే ఉండే అవకాశం ఉంది.కాగా, ఈ నెల 25 నుంచి జనబాహుళ్యంలోకి వెళ్ళాలని ముఖ్యంత్రి వైఎస్ జగన్ భావిస్తున్న నేపథ్యంలో త్వరలోనే వాటికి తుది రూపం ఇచ్చుఏ అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ సారి ప్రకాశం జిల్లా తోపాటుగా దాని ప్కనే ఉన్న పల్నాడు జిల్లాకు కూడా తుది రూపం ఇవ్వవచ్చన్న తెఉస్తోంది. ఎన్నికలు మూడు మాసాలే ఉన్న తరుణంలో మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే చేయని పక్షంలో నియోజకవర్గాల అలక బూనని నేతలను బుజ్జగించాలంటే సమయం సరిపోదు. దీంతో వెంటనే అభ్యర్థులను ఖరారు చేస్తే అభ్యర్థులు ఎన్నికల రణరంగంలోకి వెళ్ళే అవకాశం ఉంది.

## 24న పిడుగురాళ్లలో మెగా జాబ్ మేళా

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలో ఈ నెల 24న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె సంజీవరావు తెలిపారు. శనివారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జాబ్ మేళను నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో హెటిరో డ్రగ్స్, పేటీఎం, ఇన్నోవా సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి పలు రకాల కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాను పిడుగురాళ్ల పరిసర ప్రాంత యువతి, యువకులు సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు.

## లెనిన్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి...

### వర్ధంతి సభలో సిపిఎం నాయకులు

**పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్ :** రష్యా విప్లవ నాయకులు కామ్రేడ్ లెనిన్ సోషలిజానికి నిదర్శనమని లెనిన్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ అన్నారు. స్థానిక కోటప్పకొండ రోడ్డు లోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం సోషలిస్టు ఉద్యమ నేత రష్యా విప్లవ నాయకులు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా లెనిన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్ సిలార్ మసూద్ అధ్యక్షత వహించారు. విజయ్ కుమార్ మాట్లాడుతూ కార్మిక రాజ్యం సాధనకు కార్మికులు కర్షకులు శ్రమజీవులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి శివకుమారి ప్రముఖ న్యాయవాది బి సలీం తదితరులు మాట్లాడుతూ ప్రజలు కష్టజీవులు ఎదుర్కొనే సమస్యల పట్ల చైతన్యం నింపి శ్రమ దోపిడీకి అడ్డుకట్ట వేసేందుకు లెనిన్ ఆశయాలు సాధనకు వామపక్షాలు విస్తృతంగా పని చేయాలని కోరారు. దేశంలో వ్యవసాయ రంగంపై కన్నేసిన కార్పొరేట్ శక్తులు రైతుల సాగు భూములను లాక్కొని రైతులను సొంత భూములలోనే కూలీలుగా మార్చే విధానాలకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుంటే ప్రశ్నించాల్సిన దేశంలోని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం విధానాలను తివాచీలు పరిచి ఆహ్వానిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఆంజనేయ నాయక్ ,సిపిఎం నాయకులు ఎండి హుస్సేన్, రబ్బాని, మస్తాన్వలి, సుభాష్ చంద్రబోస్, జిలాని మాలిక్, మహిళా నాయకులు గుంటూరు మల్లేశ్వరి, ఫాతిమా, బి నిర్మల, డి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు అందుకున్న షర్మిల

**అమరావతి, మేజర్ న్యూస్ :** ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల విజయవాడలో ఆదివారం బాధ్యతలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ ఏపీలో కాంగ్రెస్ కు పునర్ వైభవం తీసుకువస్తానని ప్రకటించారు. తన తండ్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రెండు సార్లు ఇదే పీసీసీ పదవిని చేపట్టారని, రెండుసార్లు ఆయన ముఖ్యమంత్రిగా గెలిచారని వెల్లడించారు. ఇప్పుడదే పదవిని రాజశేఖరరెడ్డి బిడ్డగా తాను చేపడుతున్నానని తెలిపారు. నన్ను నమ్మి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అంటూ షర్మిల పేర్కొన్నారు. తాను ఈ పదవి చేపట్టాలని ఏపీ కాంగ్రెస్ నేతలు, కాంగ్రెస్ అభిమానులు కోరుకున్నారని, వారికి శిరసు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు.

**ఈ పదేళ్లు టీడీపీ, వైసీపీ ఏం చేశాయి?**

గత ఐదేళ్లుగా రాష్ట్రంలో యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ) అధికారంలో ఉంది. అంతకు ముందు ఐదేళ్లు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంది. ఈ పది సంవత్సరాలుగా రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందా అంటే ఏమిటి సమాధానం? మన రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రానికి ఉన్న అప్పులు రూ.లక్ష కోట్లు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఐదేళ్ల తర్వాత ఆ అప్పులు మరింత పెరిగాయి. ఆ తర్వాత వైసీపీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేసిన అప్పులు రూ.3 లక్షల కోట్లకు పైనే. మొత్తంగా ఇవాళ్టికి రాష్ట్రం అప్పులు ఆరున్నర లక్షల కోట్లు. కార్పొరేషన్లపై తీసుకున్న లోన్లతో కూడా కలిపితే ఆంధ్రప్రదేశ్ పై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ఉంది. ఇన్ని అప్పులు చేశారు, ఇన్ని డబ్బులు తెచ్చారు.. మరి రాష్ట్రంలో ఏదైనా అభివృద్ధి జరిగిందా? ఆ భూతద్దంలో చూసినా ఎక్కడా కనిపించదు.

**దళితులపై దాడులు మాత్రం పెరిగాయి**

రాష్ట్రానికి రాజధాని ఉందా, రాజధాని కట్టగలిగారా, రాష్ట్రంలో కనీసం ఒక మెట్రో అయినా ఉందా? ఈ



పదేళ్లలో కనీసం 10 భారీ పరిశ్రమలు అయినా వచ్చాయా? పరిశ్రమలు వస్తే మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చేవి. మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయా? ఆంధ్ర రాష్ట్రంలో రోడ్లు వేయడానికి కూడా డబ్బులు లేవు. కనీసం ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అయినా ఇవ్వగలుగుతున్నారా? దానికి కూడా డబ్బులు లేవు. అభివృద్ధి జరగలేదు కానీ, దళితులపై దాడులు మాత్రం నూటికి నూరు శాతం పెరిగాయి. ఎక్కడ చూసినా ఇసుక, లిక్కర్, మైనింగ్ మాఫియా రాజ్యమేలుతోంది. ఎక్కడ చూసినా దోచుకోవడం, దాచుకోవడం... ఇంతకంటే ఏం జరిగింది?

**ప్రత్యేక హోదా వచ్చుంటే ఇవన్నీ జరిగేవి**

ఏపీకి ప్రత్యేక హోదా పదేళ్లయినా రాలేదు. ఏపీకి ప్రత్యేక హోదా వచ్చుంటే పన్నుల్లో రాయితీలు లభించేవి. పరిశ్రమలు వచ్చేవి, పరిశ్రమలు వస్తే మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చేవి. ప్రత్యేక హోదా రాలేదు అనేకంటే మన పాలకులు తీసుకుని రాలేకపోయారు అనడమే కరెక్టు. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే భారీగా పారిశ్రామిక అభివృద్ధి జరిగింది. 2 వేల పరిశ్రమలు వచ్చాయి. దాంతో ఉద్యోగావకాశాలు 500 శాతం పెరిగాయి. హిమాచల్ ప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తే అక్కడ 10 వేల పరిశ్రమలు వచ్చాయి. మరి మనకేదీ స్పెషల్ స్టేటస్? ఎందుకు రాలేదు మనకు స్పెషల్ స్టేటస్? ఎందుకంటే మన పాలకులకు చేతకాలేదు కాబట్టి.

**ప్రత్యేక హోదాపై ఊదరగొట్టారు**

ఆ రోజు రాష్ట్రానికి ఐదేళ్ల పాటు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలంటే బీజేపీ నాడు ఏమన్నది? ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు పదేళ్లు ఇవ్వాలని కోరింది బీజేపీ కాదా? తాము అధికారంలోకి వస్తే పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని బీజేపీ వాళ్లు ఊదరగొట్టారు. ఇక చంద్రబాబు అయితే పదిహేనేళ్లు స్పెషల్ స్టేటస్ కావాలని కొట్లాడాడు. అందుకే బీజేపీతో పొత్తు పెట్టుకుంటున్నా అన్నాడు. ఆ విధంగా టీడీపీ వాళ్లు కేంద్రంలో మంత్రులు కూడా అయ్యారు. ముఖ్యమంత్రి అయ్యాక చంద్రబాబు ఒక్కసారైనా ప్రత్యేక హోదా కోసం నిజమైన ఉద్యమం చేశారా? ఉద్యమం చేయకపోగా, ఉద్యమం చేసే వారిపై కేసులు పెట్టి జైల్లో వేయించారు.

**జగన్ రెడ్డి సీఎం అయ్యాక హోదా కోసం చేసింది శూన్యం**

ఆ సమయంలో విపక్ష నేతగా ఉన్నది జగన్ రెడ్డి. ఆయన విపక్ష నేతగా ఉన్నంత కాలం ప్రత్యేక హోదా కోసం ప్రతి రోజూ కొట్లాడారు. నిరాహార దీక్షలు కూడా చేశారు. ప్రతిపక్షంలో ఉండగా... మేం అవిశ్వాస తీర్మానం పెడతాం... టీడీపీ ఎంపీలందరూ మద్దతు ఇవ్వండి అని జగన్ రెడ్డి కోరారు. మూకుమ్మడి రాజీనామాలు చేస్తే ఎందుకు రాదు స్పెషల్ స్టేటస్ అని నాడు జగన్ రెడ్డి అన్నది నిజం కాదా? మరి ఈ జగన్ రెడ్డి కూడా ముఖ్యమంత్రి అయ్యారు. సీఎం అయ్యాక ఒక్కసారైనా ప్రత్యేక హోదా కోసం నిజమైన ఉద్యమం చేశాడా? స్వలాభం కోసం వైసీపీ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టింది. ఇవాళ మనకు ప్రత్యేక హోదా లేదు కదా.. కనీసం ఒక స్పెషల్ ప్యాకేజి కూడా లేదు. ఇవాళ ఏపీకి ప్రత్యేక హోదా లేదంటే అందుకు ముమ్మాటికీ చంద్రబాబు, జగనే కారణం. ఈ పాపం వారిదే. సొంత లాభం కోసం ఇద్దరూ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. ఈ విషయంలో టీడీపీ, వైసీపీ.. దొందూ దొందే.

# మారుతోన్న పార్టీల వైఖరి..!!

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన పార్టీలోకే వెళుతుంటారని అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. ఇటీవల జరుగుతోన్న పరిణామాలను పరిగణలోకి తీసుకుని కోనసీమ జిల్లా మండలపేటలో రా..కదలిరా..పేరిట శనివారం నిర్వహించన బహిరంగ సభలో టిడిపి అధినేత చంద్రబాబు ఈ మేరకు వాఖ్యలు చేశారు. స్థానికంగా అక్కడ ఉన్న నేతలను బట్టి వ్యాఖ్యానించ నప్పటికీ ఆ వ్యాఖ్యలు రాష్ట్రంలో జరుగతోన్న నేతల జంపింగ్‌లకు కూడా వర్తిస్తాయా..? అన్న సంశయం వ్యక్తమవుతోంది. ఎన్నికలు ఏవైనా వాటిన పరిగణలోకి తీసుకుని రాజకీయా లలోకి రావాలనుకునే ఔత్సాహికులు కొందరు అయితే, ప్రధాన పార్టీలలో ఉండి వాటి సిద్ధఆంతాలు కొన్న నచ్చక ఇతర పార్టీలలో చేరే వారు కొందరైతే.. మరి కొందరు ఎన్నికలే పరవాధిగా చేసుకుని తన స్వప్రయోజనాల కోసం ఆరాట పడుతూ వారికి పదవుల వ్యామోహం లేకపోయినా తన పబ్బం గడుపునునే వారు కొందరు ఇలాంటి వారు అధికారం వస్తే ఇదే పార్టీలో ఐదేళ్ళు గడుపుతారు.. ఒక వేళ తాను మారిన పార్టీ అధికారంలోకి రాకపోతే వచ్చిన పార్టీలోకే మళ్ళీ జంపు అవుతారు..ఇలాంటి స్వార్థపరులను గుర్తించి అలాంటి వారిని పార్టీలో చేర్చుకోవచ్చదని టిడిపి అధినేత చంద్రబాబు సూచించినట్లు గా ఆయన వ్యాఖ్యలలోని సారాంశంగా భావిస్తున్నారు. ఇలావుండగా,తాను ఏ పార్టీలో ఉన్నా నిబద్ధతగా పనిచేసినప్పటికీ అధిష్టానం గుర్తించక పోతే మనోభావాలు దెబ్బతిన్న అనేక మంది నేతలు మన భావాలను అర్థం చేసుకుని గౌరవించే పార్టీలోకి వెళుతున్న వారు అనేక మంది నేదంతలు ఉన్నారు. అలాంటి వారివల్ల పార్టీకీ మైలేజి వచ్చే అవకాశం ఉందనా పార్టీలు భావిస్తున్నాయి. దీంతో ఎన్నికల సమయంలో జరుగతోన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో చోటు చేసుకుంటోన్న జంపింగ్ వ్యవహారం నియోజకవర్గాలలో దుమారం రేపుతున్నాయి.

**టిడిపి, జనసేన వైపు చూస్తోన్న టిక్కెట్లు రాని వైసిపి నేతలు:**

గెలుపే లక్ష్యంగా అభ్యర్థులను ఎంపిక చేస్తున్న వైసిపి అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యూహాత్మక నిర్ణయంతో అనేక మంది సిటింగ్ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో కొందరు జగన్ చేస్తున్న నిర్ణయాలను గౌర విస్తే మరి కొందరు వ్యతిరేకిస్తున్నారు.విజయమే ప్రాతిపధికగా చేసుకుని కొన్నఇ చోట్ల సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకుని అభ్యర్థులను నిర్ణయిత్తున్నారు. దీంతో కొందరు నేతలు నచ్చక ఇతర పాఈర్టలలో చేరిపోతున్నారు. కొందరు చేరడానికి సిద్ధంగా ఉన్నారు. వీరిలో ముఖ్యంగా పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి నేడో, రేపో టిడిపి వెళుతున్నట్లు సమాచారం ఉంది.అదే విధంగా ఏలూరు ఎంపి వల్లభనేని బాలశౌరి కూడా జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు.అదే విధంగా టిడిపికి చెందిన రాయపాటి సాంబశివరావు తనయుడు రాయపాటి రంగారావు సైతం పార్టీ మారే యోచనలో ఉన్నారు.కాగా, పార్టీలలో టిక్కెట్లు రాని అనేక మంది పార్టీ మారుతున్నట్లుగా సమాచారం అందుతోంది. పల్నాడు జిల్లాను పరిశీలిస్తే జిల్లాలో చిలకలూరిపేట, గురజాల, నర్సరావుపేట, సత్తెనపల్లి విషయంలో అనేక మంది టిక్కెట్లను ఆశించారు. కొందరికి సిటింగ్ ఎమ్మెల్యేతో సఖ్యత లేకపోవడంతో నర్సరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలలో వ్యతిరేక పవనాలు వీచాయి. గురజాలలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి సీటు కావాలని పట్టు బట్టారు. ఇప్పటికీ నాలుగు దఫాలుగా బీసీలకు అవకాశం కల్పించిన నేపథ్యంలో ఈ సారీ బీసీకి కేటాయించాలని కోరుతున్నారు. అయితే సిటింగులకు సంబంధించిన సర్వేల ప్రకారం సిటింగులకే అవకాశం ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. అదే విధంగా ఎంపి కృష్ణదేవరాయలు విసయంలో కూడా ఇదే విధంగా జరుగతున్నట్లుగా భావిస్తున్నారు. అయితే కృష్ణదేవరాయలు విషయంలో అధిష్టానం మళ్ళీ నర్సరావుపేట పార్లీమెంట్ సీటును ఆయనకే ఇ్వనున్నట్లుగా సమాచారం అందులోంది. ఈ వారంలో పల్నాడుకు సంబంధించిన అన్నీ వైసిపి సీట్లను ప్రకటించే అవకాశం ఉంది. ఇదిలావుండగా, టిడిపి అభ్యర్థులను కూడా త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది.ఇప్పటికే టిడిపికి సంబంధించియరపతినేని శ్రీనివాసరావు (గురజాల), జివి ఆంజనేయులు(వినుకొండ), కన్నా లక్ష్మినారాయణ (సత్తెనపల్లి), పత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట), జూలకంటి బ్రహ్మారెడ్డి(మాచర్ల )నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసినట్లుగా సోషల్ మీడియాలో ట్రోలు అవుతున్నాయి. అయితే అధిష్టానం దృష్టి కూడా ఈ పేర్లే ఉన్నట్లు తెలుస్తోంది. ఏదో అద్భుతం జరిగితే కాని వీరిని మార్చే అవకాశం ఉంటుంది.

# జైల్లో ఉండి బ్రిటిష్ పరిపాలన చదువుకొని బయటకు వచ్చిన "జగన్"

## మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆరోపణ






సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణం లోని 19, 20, 21 వ వార్డు నందు మాజీ మంత్రి వర్యులు కన్నా లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షల శిబిరం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ శిబిరంలో షుగర్, క్రియాటిన్ రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించిన పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు మామిడి వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... ఈ శిబిరం నిర్వహి ంచడం చాలా సంతోషంగా ఉందని, పేదలకు ఎంతగానో ఉపయోగ పడుతుందని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో నిర్వహించాలని నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియ జేశా రు. అనంతరం ఈ వార్డులకు చెందిన వైయస్సార్ కాంగ్రె స్ పార్టీ వారు మామిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మాదంశెట్టి వెంకట్రావు, తోట నాగేంద్రబాబు, రంగ రామారావు, మామిడి ఏడుకొండలు, సిహెచ్ ప్రసన్న కుమార్, పసుపులేటి రాంబాబు, పసుపులేటి రాము, పాపిశెట్టి అజయ్, పసుపులేటి మల్లేశ్వరరావు, కూరపాటి దినేష్, కారం శెట్టి కోటేశ్వరరావు, మామిడి రామకృష్ణ, రచ్చా సాంబశివ రావు, తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని కండువా కప్పి పార్టీలోకి "కన్నా" ఆహ్వానించారు. నేడు బ్రిటిష్ పరిపాలన జరుగుతుందని, జగన్మోహన్ రెడ్డి అనే వ్యక్తి 16 మాసాలు జైల్లో ఉండి, బ్రిటిష్ పరిపాలన చదు వుకొని బయటకు వచ్చాడని కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. భారతదేశ సంపద మొత్తం కొలగొట్టిన పరిస్థితి బ్రిటిష్ వారు చేశారని, ఇవాళ వాళ్ళ నాన్న ఫోటో చూయించి నమ్మకంగా వచ్చి మన రాష్ట్ర సంపద అంతా కొల్లగొడుతున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని కన్నా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి ఎలినేటి రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి ఒక్కంటి అజయ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధులు పూజుల వెంకట కోటయ్య, దివ్వెల శ్రీనివాసరావు, కంబాల వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్చార్జీలు పొట్ల ఆంజనేయులు, మార్కెట్ రాజు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గుంటూరు ఆశీర్వాదం, నాయకులు జయరాం, కొండలు, సుబ్బారావు, జనసేన నాయకు రాలు నామాల పుష్పలత, రాంబోబుడే, బుడగల సుబ్బారావు, జోరిగే శ్రీను, మారెళ్ళ మల్లేశ్వరరావు, జానీ ఖాజావలి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు వివేకానంద హై స్కూల్ విద్యార్థులు ఎంపిక



కారంపూడి, మేజర్‌న్యూస్

కారంపూడి మండలం లోని శ్రీ వివేకానంద హై స్కూల్ విద్యార్థులు ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావడం జరిగింది ఈనెల 26న మహారాష్ట్రలో లాతూర్ లో జరగబోవు జాతి స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సీనియర్ విభాగం నందు పురుషులు 8వ తరగతి పి లక్ష్మీనారాయణ 9వ తరగతి రామ్ చరణ్ ఎంపిక కావడం జరిగింది ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్స్ స్కూల్ డైరెక్టర్స్ నాగేశ్వరరావు మరియు గౌతమి ప్రిన్సిపాల్ విశాలాక్షి ప్రవీణ్ ఇంచార్జ్ సామేలు మరియు PET ప్రవీణ్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది మరిన్ని విజయాలు సాధించి స్కూల్ కి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని యజమాన్యం వారు తెలియపరిచారు.

## వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మద్దు వెంకటేశ్వర్లు అకస్మితంగా మృతి



మాచవరం, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా మాచవరం మండలం మొర్జంపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మద్దు వెంకటేశ్వర్లు 66 సంవత్సరాలు ఈరోజు అకస్మితంగా మృతి చెందారు వెంకటేశ్వర్లు గతంలో గ్రామ సర్పంచ్ గా మరియు సొసైటీ అధ్యక్షులుగా పనిచేశారు. వీరి మృతదేహాన్ని పరామర్శించడానికిఈరోజు మాచవరం మండలం మోర్జంపాడు గ్రామ మాజీ సర్పంచ్ మద్దు వెంకటేశ్వర్లు గారు అనారోగ్యంతో మరణించిన కారణంగా వారి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన లిరాష్ట్ర శాసనమండలి ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తిగారు.

## అధికారులు చెప్పింది చేయడం మా బాధ్యత: సిడిపిఓ శాంతకుమారి



నాదెండ్ల, మేజర్‌న్యూస్

పై అధికారులు ఏం చెప్తే అది చేస్తాం మేము కూడా రాత్రులు 12, 1గం. దాకా పనిచేస్తున్నాం ఆదివారం, పండగ, సెలవులులేవు నాదెండ్ల సిడిపిఓ శాంతకుమారి అధికారులు ఆది వారం కూడా పనిచేయమన్నార ని,అంగన్వాడీలు వస్తే జాయిన్ చేసుకోమన్నారని నాదెండ్ల సీడీపీఓ తెలి పారు. ఆదివారం పనిచేస్తున్నా రని అంగన్వాడీలను జాయిన్ చేసు కుంటాం రమ్మని పిలుస్తున్నారని అన ధికార ప్రకటన తెలు సుకొని అంగన్వాడి నాయకులు, సిఐటి యు నాయకులు నాదెండ్ల కార్యాలయం వచ్చి అడుగుగా మా ఇష్టం మేము పై అధి కారులు ఏం చెప్తే అది చేస్తాం మేము రాత్రులు 12,1గంట దాకా కూడా పనిచేస్తున్నామని సిడిపిఓ శాంత కుమారి అన్నారు. అనధి కారికంగా బెదిరించి మీకు నోటీస్ ఇచ్చిన టైం అయిపో యినది వెంట నే వచ్చి జాయిన్ అయితే మీకు ఉద్యోగం ఉంటుందని లేకపోతే పోతుందని పలుమార్లు హెచ్చరికలు చేస్తున్నా రని ఆదివారం జాయినింగ్ లెటర్ ఇవ్వటానికి పలువురు అం గన్వాడీలు నాదెండ్ల సిడిపిఓ కార్యాల యం వద్దకు వచ్చి అన్నారు. ఇది నిజం కాదని సిడిపిఓ శాంత కుమారి అన్నారు. మోసపూరితమైన మాటల తో ఒకరికి తెలియకుండా మరొకరికి చెప్పటం సమంజసం కాదని సిఐటి యు నాయకులు ఈ సందర్భంగా అధికారికి తెలియజేశారు. అంగన్వాడీలతో మాట్లాడుతూ ఆదివారం నాడు ఆ కార్యాలయం ఎలా ఉంటుం దని మీరు అనుకున్నా రని మిమ్మల్ని ఏమార్చి ఉద్యోగాలలో జాయిన్ చేసు కుం టున్నారని మీ ఉద్యమాన్ని నీరుచే ప్రయత్నం చేస్తున్నారని వారికి నచ్చ జెప్పి కింది కూర్చుని నిరసన తెలిపారు.

## మల్లెల రాజేష్ నాయుడు విజయాన్ని కాంక్షిస్తూ తిరుమల వెళ్లి వచ్చిన రంజిత్ మిత్రబృందం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ చిలకలూ రిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు 2024 అసెంబ్లీ ఎన్నికలలో చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఘన విజ యం సాధించాలని కాంక్షిస్తూ వైఎస్సార్ సేవాదళ్ పట్టణ ప్రెసిడెంట్ దమ్ము రంజిత్ మిత్రబృందం తిరు మల తిరుపతి సన్నిధానం వెళ్లి స్వామివారిని దర్శించుకుని వచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం శ్రీవారి ప్రసాదాన్ని రాజేష్ నాయుడుకి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, గాలి బుచ్చయ్య, కౌన్సిలర్ తులం సుధాకర్, ఆముదాలపల్లి ఆంజనే యులు, అనిశెట్టి కోటేశ్వరరావు, నర్రావుల రాజశేఖర్, దమ్ము వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ఉజ్వల భవిష్యత్ కేంద్ర ప్రభుత్వం కృషి



నూజెండ్ల, మేజర్‌న్యూస్

మండల పరిధిలోని పెద్దవరం అయినవోలు గ్రామాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ధూపాటి సురేష్, తోక రామారావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేడం రమేష్, బిజెపి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండ్లూరి వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన గ్రామ సభలో రమేషు మాట్లాడుతూ భారత్ ఉజ్వల భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. రైతులకు కిసాన్ కార్డులు పంపిణీ అలాగే మహిళలకు ఉచిత గ్యాస్ కలెక్షన్లు అందించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఎంతో నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు వ్యక్తిగత మరుగుదొడ్లు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్ డి రవికుమార్,డాక్టర్ పుష్పేంద్ర కుమార్, ఏపీఓ పులిపాటి వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు జడ్డా లక్ష్మీనారాయణ, శావల్యాపురం మండల అధ్యక్షులు పేరయ్య, స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, బిజెపి మండల అధ్యక్షులు పగడాల లక్ష్మీనారాయణ ఆయా శాఖల అధికారులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.

# ప్రపంచ విప్లవోద్యమ చుక్కాని:లెనిన్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ప్రపంచ విప్లవోద్యమ చుక్కాని వి.ఐ లెనిన్ అని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ చెప్పారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో వి.ఐ.లెనిన్ శత వర్ధంతిని నిర్వహించారు. ముందుగా లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుబ్బాయమ్మ మాట్లాడుతూ మార్క్స్ తదనంతరం విప్లవ కార్మికోద్యమం ప్రపంచానికి అందించిన గొప్ప మేధావి వి.ఐ. లెనిన్ వివరించారు. 20వ శతాబ్దంలో ప్రపంచ గమనాన్ని, కోటానుకోట్ల మానవ మెదళ్ళను కదిలించిన, అనంత జనసమూహాలను ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చేసిన పేరు లెనిన్ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే అనేక దేశాలకి స్వాతంత్రం ప్రజలకు విముక్తి కలిగిందన్నారు. అసమానతలు లేని సోషలిస్టు సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని.. అమానుషమైన పెట్టుబడిదారీ దోపిడీకి విరుగుడు సోషలిజమేనని ఆయన ఆచరణలో రుజువు చేశారన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమాన్ని లెనిన్ గట్టిగా బలపరిచారని.. సామాజిక అణిచివేతలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆనాటి సామాజిక ఉద్యమాలని ఆయన ప్రత్యేకంగా గమనలోకి తీసుకున్నారని తెలిపారు. ఇంత దూర దృష్టి కలిగిన మహానాయకుడు శతవర్ధంతిని జరుపుకోవడం మన అందరి బాధ్యతన్నారు. నేడు దేశంలో మతం పేరుతో మారణ హోమాన్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి బీజేపీ దుశ్చర్యలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి బి.లలితకుమారి, నాయ కులు లావు వీరేంద్ర, కె.శివకుమారి, వహీదా తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ మంత్రికి.. కనపర్రు కష్టం కనిపించట్లేదా?: ప్రత్తిపాటి



నాదెండ్ల , మేజర్ న్యూస్ తన వైద్యారోగ్యశాఖని మరిచిపోయి పూర్తిస్థాయిలో జగన్ భజనశాఖ మంత్రిగా మారిన వైద్యారోగ్య శాఖ మంత్రికి సొంత నియోజకవర్గంలో ప్రజల కష్టాలు, సమస్యలైనా కనిపించడం లేదవి విచారం వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. స్థానికంగా నాదెండ్ల మండల కనపర్రు గ్రామంలో నెలకొన్న దయనీయ పరిస్థితులే అందుకు నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. వందలాదిమంది ప్రజలు విషజ్వరాలు సోకి అల్లాడుతుంటే మంత్రిగా కాకపోయినా.. కనీసం స్థానిక ప్రజాప్రతినిధిగా అయినా వారి కష్టాలు పట్టించుకునే తీరిక లేదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఆరోగ్యశాఖను అనారోగ్యశాఖగా మార్చి ఇలా ఎంతోమంది పేదల ప్రజల ఉసురు తీస్తున్నారని మండిపడ్డారాయన. అదే నాదెండ్ల మండలం తూబాడులో కొన్నిరోజుల క్రితం ఇద్దరు చిన్న పిల్లలు మృతి విషాదం మరిచిపోక ముందే మరో గ్రామంలో విషజ్వరాల ముట్టడికి సమాధానం ఎవరని నిలదీశారు ప్రత్తిపాటి. ఇక్కడ ఓట్లేసి గెలిపించిన ప్రజలను పట్టించుకోకుండా, ఎన్నికలకు ఆర్నెల్లకు ముందే గుంటూరు పారిపోవడం సిగ్గుచేటన్నారు. కలుషిత నీరు, పారిశుధ్య లేమి వల్ల విషజ్వరాలు ప్రబలుతుంటే అధికారుల్ని పంపి చర్యలు తీసుకోవడం, బాధితుల్ని పరామర్శించాలన్న స్పృహ కూడా మంత్రికి లేకపోవడం శోచనీయమన్నారు.

## పట్టాభిషేక మహోత్సవం



నరసరావుపేట మేజర్ న్యూస్ నరసరావుపేట మండలం పమిడిపాడు గ్రామంలో శ్రీ వల్లభ రాజస్వామి దేవస్థానంలో శ్రీ రామచంద్ర స్వామి పట్టాభిషేకం మహోత్సవం ఆదివారం జరిగిన జనసేనపార్టీ నర్సరావుపేట నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అయోధ్య రామాల యం ప్రతిష్ట, అన్నదాన కార్యక్రమం నిర్వహించెను. ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. నరసరావుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ సయ్యద్ జిలాని పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు మొదలగు వారు పాల్గొన్నారు.

## బాలోత్సవాల స్ఫూర్తిని కొనసాగించాలి



నరసరావుపేట, మేజర్‌న్యూస్ బాలోత్సవాల స్ఫూర్తిని పల్నాడు జిల్లాలో ముందుకు తీసుకువెళ్లాలని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం,(విజయవాడ) కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ కోరారు. తొలిసారి నిర్వహించినప్పటికీ, పల్నాడు జిల్లాలో నిర్వహించిన బాలోత్సవాలలో 7,000 మంది బాల బాలికలు పాల్గొనటమే కాక 11 వేలమంది అతిథులకు భోజనాలు ఏర్పాటు చేయడం, జిల్లాలోని 26 మండలాల నుంచి బాల బాలికలు ఈ పిల్లల పండుగలో పాల్గొనడం చాలా అద్భుతమైన విషయమని ఆయన పేర్కొన్నారు. గత నెల 23, 24 తేదీలలో జరిగిన బాలోత్సవాల సమీక్షా సమావేశం ఈరోజు స్థానిక ఆక్స్ఫర్డ్ స్కూల్లో కట్ట కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మురళీకృష్ణ మాట్లాడుతూ నేడు విద్య కొనుక్కునే సాధనంగా మారిందని, ర్యాంకుల కోసం పోటీలు పడే పరిస్థితి బాలబాలికల్లో కల్పించడం చాలా దారుణం అని, ప్రశ్నించడాన్ని చిన్నతనం నుంచే పిల్లలకు నేర్పాలని పేర్కొన్నారు. పల్నాడు బాలోత్సవాల నిర్వహణలో ముఖ్యపాత్ర నిర్వహించిన ఆక్స్ఫర్డ్ రాజారెడ్డి, కట్ట కోటేశ్వరరావు, గౌస్ మొహిద్దీన్, జి.శ్రీనివాసరావు, సాంబ మాస్టారు, పల్నాడు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ షేక్ మస్తాన్ వలి, ఆర్గనైజర్లగా వ్యవహరించిన పలువురు టీచర్లు దూర ప్రాంతం ఆయన మాచర్ల నుండి కూడా వచ్చి వీటి నిర్వహణలో పాల్గొన్నారని ఆయన అభినందించారు. సమావేశంలో ఆర్గనైజర్లుగా పని చేసిన టీచర్లు బాలోత్సవాల నిర్వహణను మరింత మెరుగుపరచుకోవటానికి అవసరమైన సూచనలు చేశారు. పల్నాడు బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5వ తేదీన బుర్రకథ పితామహుడు నాజర్ జయంతి సందర్భంగా బుర్రకథలు నేర్పించడానికి వందమంది బాలబాలికలకు వర్క్ షాప్ నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ సభ్యులు కామినేని రామారావు, అనుముల లక్ష్మీశ్వర రెడ్డి, కోయ రామారావు, జిసిడివో రేణుక మేడం, భాగేశ్వరి దేవి, మల్లికా బేగం, ఆయేషా సుల్తానా డాక్టర్ నాగేశ్వరరావు, రమణ మేడం, శివ శంకర్, రమేష్, భీష్మారావు, ఏసు మేరీ, సుజాత, రాజశేఖర్ పలువురు మహిళా టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గోలి గ్రామంలో ఎమ్మెల్యే పిన్నెల్లి పర్యటన



మాచర్ల, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన గోలి సమీపంలో ఇటీవల కురిసిన వర్షాలకు కూలిన వంతెన స్థానంలో కొత్తది నిర్మించేందుకు నిధులు మంజూరు చేయిస్తానని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం గోలికి చెందిన పురంశెట్టి సత్యనారాయణ గృహంలో జరిగిన వేడుకలలో పాల్గొన్నారు. చిన్నారి భార్గవిని ఆశీర్వం చారు. జెట్టిపాలెం-గోలి-పశర్లపాడు గ్రామాల ప్రజలు వంతెన కూలిపోవటం వల్ల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు, వినతిపత్రం అందజేశారు. ఆర్ ఎన్ బి అధికారులతో మాట్లాడు తక్షణమే నిధులు విడుదలకు తగు చర్యలు తీసుకుంటారన్నారు. కార్యక్రమానికి మండలంలోని వైఎస్‌ఆర్సీపి నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



వినుకొండ మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని శావల్యాపురం మండలం శానంపూడి గ్రామం కు చెందిన వారు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి చేరారు. వారికి వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ పథకాలకు, జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై వైయస్సార్ కాంగ్రెసు పార్టీలోకి చేరామని వారు చెప్పటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులే అని, వారికి పార్టీ తరపున సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

## మల్లెల రాజేష్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన పసుమర్రు ఎస్సీ కాలనీ యువత



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో పసుమర్రు 16వ వార్డు జ్యోతిరత్ననగర్ ఎస్సీ కాలనీ యువత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడుని ఆదివారం పట్టణంలోని బ్యాంకుకాలనీ వద్ద ఉన్న పార్టీ ఎన్నికల కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. 16వ వార్డు కౌన్సిలర్ మస్తాన్‌వలి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ జిల్లా సభ్యులు మైలా రాజేష్, ఎస్సీ కాలనీ యువత ధనరాజ్, పేతురు, అభిసేక్ కాంత్, సంజయ్, ప్రభాకర్, శ్రీను, సాల్మన్‌రాజు, ఈశ్వర్, జైశీల్, వర్ధన్, వెంకటేష్ ఉన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు



వినుకొండ మేజర్‌న్యూస్: ఈనెల 22 ఏకాదశి, అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని వినుకొండ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో బాగంగా మహిళలు భజనలు చేశారు. అంతకుముందు పలు ఆలయాల నుంచి నగర సంకీర్తన కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కూడా ప్రత్యేకంగా పాల్గొని పూజలు చేశారు.రాముడు జన్మస్థలం ఆయోధ్యలో రామలయాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సోమవారం అభిజిత్ లగ్నం ముహూర్తంలో ప్రాణ ప్రతిష్ఠ జరగడం యావత్ ప్రపంచానికి శుభసూచికమని బీజేపీ సీనియర్ నేత మాజీ మార్కెట్ వ్యవసాయ ఛైర్మన్ కట్ట సుబ్బారావు పేర్కొన్నారు. అలానే ఈపూరు మండలం తన స్వగ్రామమైన అంగలూరు గ్రామంలోని రామాలయానికి పూర్తిగా విద్యుత్ దీపాల అలంకరణ చేయించారు.

## అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామంలో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

నియోజకవర్గ పరిధిలోని అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామంలో మన ఇంటికి మన కొమ్మాలపాటి బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పెద్దకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. శ్రీధర్ కు తాళ్ళచెరువు గ్రామస్తులు మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు.కొమ్మాలపాటి శ్రీధర్ సమక్షంలో వైసీపీ పార్టీ నుండి భారీగా 150 కుటుంబాలు టీడీపీ లో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా పాలన లో విసుగు చెంది,భవిష్యత్ గ్యారంటీ 6పధకాలకు ఆకర్షితులై టీడీపీ లో చేరామని తెలిపారు. గ్రామంలోని వీధులలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెదేపా ప్రవేశపెట్టిన మినీమేనిఫెస్టోలోని అంశాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. వైకాపా నేమ్ తత్వ పాలనలోని అవినీతి అరాచకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నా సాంబశివ రెడ్డి, మైనారిటీ నాయకురాలు నూర్జహన్ , స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ కోడెల విగ్రహావిష్కరణ





నరసరావుపేట, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం అన్నవరం గ్రామంలో నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి, దివంగతనేత కీర్తిశేషులు డాక్టర్ కోడెల శివప్రసాద్ విగ్రహం ఆవిష్కరణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కోడెల శివరామ్ విగ్రహా ఆవిష్కరణ చేశారు.నరస రావుపేట లోని కోట సెంటర్ వద్ద నుండి భారీ కార్ల కాన్వాయ్ తో కోడెల అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సందడి వాతావరణంతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యధిక పాల్గొన్న నరసరావుపేట టీడీపీ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ అభివృద్ధి అంటే కోడెల శివప్రసాదరావు అని అన్నారు. నరసరావుపేట, సత్తనపల్లి నియోజకవర్గాలను ఆయన అభివృద్ధి చేసిన తీరు ఎప్పటికీ మరిచిపోలేనిదని అన్నారు. ఆయన ఏ పదవి చేపట్టిన ప్రజాసేవలో మునిగిపోయేవారని అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ , టీడీపీ పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడియాల వెంకటేశ్వరరావు , పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రమేష్ , నరసరావు పేట పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత్త కోటి రెడ్డి ,మాజీ యార్డు ఛైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి , రాష్ట్ర రైతు కమిటీ అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్ధన్ బాబు , హెచ్‌ఆర్డి సభ్యులు నాగేశ్వరరావు , రావెల సత్యనారాయణ , సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# దాతల సహకారంతో ఉప్పలపాడు గ్రామంలో అభివృద్ధి పనులు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

జిల్లా పరిషత్ హైస్కూల్లో రూ.10 లక్షలతో పలు అభివృద్ధి పనులను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఉప్పలపాడు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో కీ.శే. సాగిరెడ్డి కోటిరెడ్డి – కోటినాగమ్మ గారి జ్ఞాప కార్థం వారి కుమారులు డాక్టర్ పురుషోత్తం బాబు రెడ్డి – భారతి మరియు డాక్టర్ నాగిరెడ్డి రాజేంద్ర బాబు రెడ్డి – కిరణ్మయి వారి సహకారంతో 10 లక్షల రూపాయలతో స్కూల్ కారిడార్ నందు గ్రిల్స్ మరియు పార్కింగ్ షెడ్ మరియు పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సాగిరెడ్డి బ్రదర్స్ మా చిన్ననాటి మిత్రులని , వృత్తిరీత్యా వారు డాక్టర్ గా అమెరి కాలో స్థిరపడటం జరిగిందని వారి స్వగ్రామమైన ఉప్పలపాడు గ్రామంలో మరియు మన నరసరావుపేట నియోజ కవర్గానికి పలు విధాలుగా వారి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఇటీవల నరసరావుపేట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 30 లక్షల రూపాయల విలువ గల 6 డయాలసిస్ యూనిట్లు వారు అందించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఉప్పలపాడు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో నందు 10 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారి తమ్ముడు గారైన బాచిరెడ్డి గారి నేతృత్వంలో ఈ పనులన్నీ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ పాఠశాల నందు 40 లక్షల రూపాయలతో విక్రో ల్యాబ్స్ వారి సహాయ సహకారంతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మిం చడం కూడా జరిగిందని అన్నారు. నాడు బినేడు ద్వారా 1 కోటి 20 లక్షల రూపాయలతో ఈ పాఠ శాలలో పలు అభివృద్ధి పనులను చేయటం జరిగిం దని వచ్చే ఏడాది నుంచి ఈ పాఠశాలలో జూని యర్ కాలేజ్ ఏర్పాట్లు ప్రక్రియ కూడా పూర్తి చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ గ్రంథాలయ చైర్మన్ యన్నం వెంకట నర్సిరెడ్డి , సాగిరెడ్డి బ్రదర్స్ మరియు వారి సతీమ ణులు, మాజీ ఏపీపీ , రిటైర్ కేరళ ఐ ఎస్ ఎఫ్ ప్రసాద్ , ఎంపీపీ , జడ్పిటిసి చిట్టిబాబు , మండల కన్వీనర్లు , మాజీ ఎంపీటీసీలు మరియు ఎంపీ టీసీలు, సర్పంచులు, గ్రామ పెద్దలు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల హెచ్‌ఎం మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల మండల కార్పెంటర్ యూనియన్ అధ్యక్షునిగా షేక్ ముస్తఫా



పిడుగురాళ్ళ, మేజర్‌న్యూస్

పిడుగురాళ్ల మండల కార్పెంటర్ యూనియన్ అధ్యక్షునిగా షేక్ ముస్తఫా నియమితులయ్యారు. పిడుగు రాళ్ల పట్టణంలోని శివాలయం వద్ద గల కమ్మ జనసేన సంఘం కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం విశ్వకర్మ గాయత్రి కార్పెంటర్స్ పిడుగు రాళ్ల మండల యూనియన్ ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమానికి. కార్పెంటర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రంగబాబు, ఉపాధ్యక్షులు ఎస్ మల్లికార్జున రావు, ప్రధాన కార్యదర్శి పి శరత్ జి శ్రీనివాసరావు వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సమీర్ షేక్ పీర్ సాహెబ్ రాష్ట్ర సహాయక కార్యదర్శిచల్లా రామకృష్ణ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల మండల కార్పెంటర్ల అధ్యక్షునిగా షేక్ ముస్తఫాను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగేవైస్ ప్రెసిడెంట్ పి బ్రహ్మయ్య షేక్ ఖలీల్ ప్రధాన కార్యదర్శి ఎన్ వీరభద్రాచారిడి ఖాసిం కోశాధికారి షేక్ తహసిద్దిన్ సెక్రెటరీ వై శ్రీనివాస చారి సంయుక్త కార్యదర్శి పి శ్రీనివాసచారి ఉప కోశాధికారి ఎం కాశీ నాగేశ్వరరావు,సహాయక కార్యదర్శి నక్క పవన్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ పిడుగురాళ్ల మండల కార్పెంటర్ల యూనియన్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. యూనియన్ బలోపేతం మయ్యే లా స్థానిక నాయకులు పనిచేయాలన్నారు. అనంతరం ముస్తఫా మాట్లాడుతూ పిడుగురాళ్ల మండల కార్పెంటర్ల యూనియన్ అధ్యక్షునిగా తనను ఎన్నుకున్నందుకు కార్పెంటర్ లు, కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. యూనియన్ ప్రతిష్టపరిచేందుకు తోడ్పడుతానని, అలాగే సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులను దుశాలువాలు, పుష్ప గుచ్ఛాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికిజిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ , కార్పెంటర్ సీనియర్ మేస్త్రి షేక్ ఖాదర్ వలి,రాష్ట్ర దూదేకుల సంఘం ప్రధాన కార్యదర్శి దూదేకుల ఖాసిం సైదా, పట్టణ హార్డ్వేర్ అండ్ కార్పెంటర్ షాపుల యజమానులు, పిడుగురాళ్ల పట్టణ, మండల కార్పెంటర్లు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన 50 కుటుంబాలు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట మండలం ఇక్కుర్తి గ్రామంలో వైసీపీ నుంచి టిడిపికి భారీ చేరికలు జరిగాయి.ఇక్కుర్తి గ్రామ పర్యటనలో ఉన్న డాక్టర్ చదలవాడ అరవింద బాబు సమక్షంలో ఆదివారం నాడు 50 ఎస్సీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాల పట్ల,అరవింద బాబు నాయకత్వం పట్ల ఆకర్షితులైన ఎస్సీ నాయకులకు అరవింద బాబు పార్టీ కండవల కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో చదలవాడ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు దగాపడ్డారని ప్రజలను వైసీపీ ప్రభుత్వం పన్నుల పేరుతో నిలువు దోపిడీ చేసిందని విమర్శించారు.ఎస్సీ కార్పొరేషన్ నిధుల ను పక్కదారి పట్టించి ఎస్సీల అభివృద్ధిని కుంటు పరిచారని దుయ్యబట్టారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇన్నోవా కార్లతో ఎస్సీ యువకులు ఉపాధికి,అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పేరుతో ఎస్సీ యువకుల విదేశీ చదువులకు టీడీపీ ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి వారికి భరోసా నిచ్చే దన్నారు.జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎస్సీల ఆర్థిక అభివృద్ధిని ఆటంకపరుస్తూ అన్ని సంక్షేమ పథకాలు ఎత్తివేసారని విమర్శించారు. చంద్రబాబుతోనే బలహీన వర్గాల సంక్షేమం సాధ్యమని జగన్ రెడ్డి సంక్షేమం పది రూపాయలు ఇచ్చి 100 రూపాయలు వసూలు చేసే వడ్డీ వ్యాపారి సంక్షేమమని విమర్శించారు. బలహీన వర్గాల సామాజిక,ఆర్థిక,రాజకీయ ఎదుగుదల తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రజలంతా తెలు గుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాష్ట్ర టీడీపీ డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వర రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు,గ్రామ నాయకులు బొడ్డపాటి పెరయ్య,కొల్లి వెంకటేశ్వర్లు, కురపాటి శ్రీనివాస రావు, మద్దు తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

1. అమెరికాలోని నార్త్ దకోటాలో బొగ్గుగని కార్మికులకు మంచుయుగం నాటి భారీ దంతం లభ్యం కావడం జరిగింది. ఈ దంతం యొక్క పొడవు ఎంత?
   1. 6 అడుగులు 2. 7 అడుగులు
   3. 12 అడుగులు 4. 4 అడుగులు
2. దేశంలో గల మొత్తం బ్రాడ్ గేజ్ రైలు మార్గంలో ఎంతవరకు విద్యుదీకరణ పూర్తయినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించింది?
   1. 61,508 km 2. 61,405 km
   3. 65,556 km 4. 65,435 km
3. ఇటీవల మరణించినటువంటి ఫుట్బాల్ క్రీడాకారుడు బెకెన్మెయర్ ఏ దేశానికి చెందినవారు?
   1. అమెరికా 2. జపాన్
   3. జర్మనీ 4. అర్జెంటీనా
4. భారత ఆర్థిక వ్యవస్థ 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎంత శాతం వృద్ధిని సాధిస్తుందని ప్రపంచ బ్యాంక్ అంచనావేసింది?
   1. 6.4% 2. 6.3%
   3. 6.5% 4. 6.2%
5. యూరోపియన్ వాతావరణ ఏజెన్సీ నివేదిక 2023లో ప్రపంచ సగటు ఉష్ణోగ్రతల యొక్క పెరుగుదల ఎన్ని డిగ్రీల సెల్సియస్ కు చేరుకుందని పేర్కొంది?
   1. 1.42డిగ్రీసెల్సియస్ 2. 1.38డిగ్రీసెల్సియస్
   3. 1.48 డిగ్రీసెల్సియస్ 4. 1. 15 డిగ్రీసెల్సియస్
6. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు పొందిన టువంటి మంగళగిరి ప్రసాదరావు ఏ జిల్లాకు చెందిన వారు?
   1. తూర్పుగోదావరి 2. గుంటూరు
   3. విశాఖపట్నం 4. కర్నూలు
7. భారత్ ప్రస్తుతం ఇంధన అవసరాలరీత్యా ప్రపంచంలో ఎన్నో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కలదు?
   1. రెండవ 2. మూడవ
   3. ఐదవ 4. నల్గొవ
8. ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాలను గుర్తించండి?
   1. విశాఖపట్నం వేదికగా జరిగే మిలాన్-24 విన్యాసాలకు భారత నౌకాదళం సారథ్యం వహిస్తుంది
   2. 2018 అండమాన్ నికోబార్ దీవులు లో జరిగిన విన్యాసాల్లో 17 దేశాలు పాల్గొన్నాయి
   3. 2022లో విశాఖ కేంద్రంగా జరిగిన ఈ వేడుకలకు 35-40 దేశాలు పాల్గొన్నాయి
   4. పైవన్నీసరైనవి
9. గాలిలోఎగిరే విద్యుత్ టాక్సీ మోడల్‌ను హ్యుందాయ్ మోటార్స్ ఆవిష్కరించింది. S-A గా పిలిచే ఈ టాక్సీ గంటకు ఎన్ని మైళ్ళ వేగంతో ప్రయాణించ గలదు?
   1. 120 2. 140
   3. 90 4. 110
10. 2024లో ద్రవ్యోల్బణంసగటును పరిశ్రమ సంఘం ఎంతగా అంచనా వేసింది?
    1. 4.3% 2. 5.5%
    3. 4.5% 4. 3.8%
11. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) లో దేశ వృద్ధి రేటు ఎంత శాతంగా నమోదయ్యే అవకాశం ఉందని జాతీయ గణాంక కార్యాలయం అంచనా వేసింది ?
    1. 6.7% 3. 6.5%
    3. 7.3% 4.7.1%
12. రైల్వేలో సున్నా కార్బన్ ఉద్గారాల లక్ష్యాన్ని సాధించ దానికి భారత ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది?
    1. అమెరికా 2. రష్యా
    3. జపాన్ 4. బ్రిటన్
13. కొవిడ్ 19 కారక సార్స్కోవ్2లో వస్తున్న వెరియంట్లో దేనివల్ల మహమ్మారి ఉధృతి పెరుగు తుందన్నది ముందుగానే అంచనా వేసే కృత్రిమ మేధా నమూనాను ఇటీవల ఏ దేశ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు?
    1. అమెరికా, జర్మనీ
    2. అమెరికా, ఇజ్రాయిల్
    3. ఇజ్రాయిల్, భారత్
    4. భారత్, అమెరికా
14. 2023 సంవత్సరానికి గాను సంసదరత్న అవార్డు అందుకున్న కుల్దీప్ రాయ్శర్మ ఏ పార్టీకి చెందినవారు?
    1. కాంగ్రెస్ 2. బిజెపి
    3. శివసేన 4. NCP
15. IIM రోహతక్ సర్వే ప్రకారం ఎంత శాతం యువత సోషల్ మీడియా వేదికలను ఉపయోగిస్తున్నారు?
    1. 60.66% 2. 70.66%
    3. 77.66% 4. 82.89%
16. ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాలను గుర్తించండి?
    1. 2023 గాను స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డును ఇండోర్ ఏడోసారి సొంతం చేసుకుంది
    2. దేశంలోనే పరిశుభ్రమైన నగరాలలో మధ్యప్రదేశ్




గాలిలో ఎగిరే విద్యుత్ టాక్సీను ఆవిష్కరించింది ?

లోని ఇండోర్, గుజరాత్ లోని సూరత్ సంయుక్తంగా తొలి స్థానాన్ని పొందాయి
    3. నేవిముంబై మూడో స్థానంలో నిలవడం జరిగింది
    4. తెలుగు రాష్ట్రాల నుండి వైజాగ్, తిరుపతి, విజయవాడ, హైదరాబాద్ టాప్ -10 స్థానాల్లో నిలిచాయి.
    1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
    3. 3,4 మాత్రమే 4. పైవన్నీసరైనవి
17. ఇటీవల బంగ్లాదేశ్‌లో నిర్వహించిన ఎన్నికల్లో అవామి లీగ్ పార్టీ గెలుపొందిన స్థానాలు మొత్తం?
    1. 223 2. 245
    3. 212 4. 237
18. 2023 లో మాల్దీవుల్లో పర్యటించినటువంటి భారతీయు పర్యాటకుల సంఖ్య?
    1. 2.09 లక్షలు 2. 2.19 లక్షలు
    3. 2.4 లక్షలు 4. 2.11 లక్షలు
19. వికాసిత్ భారత్ సంకల్ప యాత్రను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
    1. గుజరాత్ 2. మధ్యప్రదేశ్
    3. ఝార్కండ్ 4. ఉత్తరాఖండ్
20. కుమార్తె మరణించినప్పటికీ తండ్రి ఆస్తిలో వారి పిల్లలకు హక్కు ఉంటుందని ఇటీవల ఏ హైకోర్టు పేర్కొంది?
    1. మద్రాస్ 2. కర్ణాటక
    3. ఢిల్లీ 4. తెలంగాణ
21. వింగ్స్ ఇండియా 2024 కార్యక్రమాన్ని బేగంపేట విమానాశ్రయంలో ఎప్పుడు నిర్వహించనున్నారు?
    1. జనవరి18-21 2. జనవరి 17-20
    3. జనవరి18-22 4. జనవరి14-17
22. పెన్షన్, వలస నిబంధనలను మరింత కఠిన తరం చేస్తూ మాక్రాన్ సర్కార్ చేపట్టిన సంస్కరణలకు వ్యతిరేకిస్తూ తన ప్రధాని పదవికి రాజీనామా చేసిన ఎలిజబెత్బోర్న్ ఏ దేశానికి చెందినవారు?
    1. ఫ్రాన్స్ 2. జపాన్
    3. బంగ్లాదేశ్ 4. జర్మనీ
23. భారత్ జాతీయ హరిత హైడ్రోజన్ ఇందన్ మిషన్ ను ఏ సంవత్సరంలో ప్రారంభించింది?
    1. 2022 2. 2023
    3. 2024 4. 2021
24. కాలేజీల్లో ర్యాగింగ్ బాధిత విద్యార్థుల కోసం ప్రత్యేకంగా జాతీయస్థాయిలో యూజిసి ఏర్పాటు చేసినటువంటి హెల్ప్ లైన్ నెంబర్?
    1. 1800-180-1601 2. 1800-180-1522
    3. 1800-180-1604 4. 1800-180-1533
25. మైగ్రేన్ తో బాధపడుతున్న వారిలో దృష్టి సంబంధ లక్షణాలు ఉత్పన్నమవుతున్నాయని దీనికి కారణం రెటీనాలోని రక్త ప్రవాహ తీరులో మార్పులు ప్రధాన కారణమని ఇటీవల ఏ దేశ పరిశోధకులు అధ్యయనంలో గుర్తించడం జరిగింది?
    1. అమెరికా 2. జపాన్
    3. చైనా 4. భారత్
26. దేవాలయంలో 50వేల సూర్య నమస్కారాలతో గుజరాత్ ప్రభుత్వం గిన్నిస్ రికార్డు నెలకొల్పడం జరిగింది అయితే ఈ ఆలయాన్ని నిర్మించిన వారు ఎవరు?
    1. చాళుక్యులు 2. పల్లవులు
    3. కాకతీయులు 4. చోళులు
27. అయోధ్యలో ప్రతిష్ఠించనున్న బాల రాముడు విగ్రహాన్ని తయారు చేసినటువంటి శిల్పి?
    1. అరుణ్ యోగి రాజ్ 2. యోగి రాజ్
    3. రవి గుప్తా 4. కృష్ణమాచార్య
28. చెమట పరీక్షతో నిమిషంలోనే షుగర్ ఫలితాన్ని గుర్తించేటటువంటి ఎలక్ట్రోకెమికల్ పరికరాన్ని కనుగొన్న శాస్త్రవేత్త చిరంజీవి శ్రీనివాసరావు ఏ ఐఐటి లో ప్రస్తుతం కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు?
    1. ఢిల్లీ 2. మద్రాస్
    3. కాన్పూర్ 4. హైదరాబాద్
29. చైనాతో సహా పొరుగుదేశాలలోనే సరిహద్దు ప్రాంతాలలో ఎన్ని బోర్డర్ ఔట్పోస్టులకు 4G మొబైల్ కమ్యూనికేషన్స్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ నిర్ణయం తీసుకోవడం జరిగింది?
    1. 1,117 2. 1,217
    3. 1,137 4. 1,110
30. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ఇటీవల ఎవరు ఈ యొక్క పదవి కాలాన్ని పొడిగించడం జరిగింది?
    1. RK రోజా 2. సజ్జల రామకృష్ణారెడ్డి
    3. వరప్రసాద్ రెడ్డి 4. రామకృష్ణారెడ్డి
31. 2023 డిసెంబర్లో GST స్థూలంగా ఎన్ని కోట్లుకలదు?
    1. 1,64, 887 కోట్లు 2. 1,64,882 కోట్లు
    3. 1,67, 887 కోట్లు 4. 1,64,987 కోట్లు
32. సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ గా ఇటీవల ఎవరిని నియమించారు?
    1. జస్టిస్ సంజీవ్ కన్నా
    2. జస్టిస్ డివై చంద్రచూడ్
    3. జస్టిస్భూషణ్రామకృష్ణగావాయి
    4. జస్టిస్ నరసింహన్
33. ఏవియేషన్ అనలెటిక్ సంస్థ రూపొందించిన 2023 ఆన్ టైం పర్ఫామెన్స్ జాబితాలో తొలిస్థానంలో నిలిచిన ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్?
    1. జపాన్- ఓసాకఇంటర్నేషనల్ఎయిర్పోర్ట్
    2. అమెరికా- మిన్నియాపోలీస్సెయింట్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్
    3. దక్షిణాఫ్రికా- సఫైర్ఇంటర్నేషనల్ఎయిర్పోర్ట్
    4. జపాన్- అల్విప్పన్ఎయిర్వేస్
34. కేంద్రం చేపట్టినవన్ డిస్టిక్ వన్ ప్రొడక్ట్ కింద ఆంధ్రప్రదేశ్ కు లభించిన అవార్డుల జాబితాకు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?
    1. కర్నూలుజిల్లా- కొడుమూరుగద్వాల్చీరలు- కాంస్యం
    2. అల్లూరిజిల్లాఅరకుకాఫీ- బంగారుపథకం
    3. శ్రీకాకుళం- పొందూరుకాటన్చీరలు- కాంస్యం
    4. కాకినాడజిల్లా- ఉప్పాడజంధానీచీరలు- బంగారు పథకం
    1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
    3. 1,4 మాత్రమే 4. పైవన్నీ
35. అంగన్వాడీ టీచర్లు, ప్రభుత్వ పాఠశాలలో 1,2 తరగతులు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు ఏ విశ్వవిద్యాలయంలోని కమ్యూనిటీ సైన్స్ విభాగంతో మహిళా శిశు సంక్షేమ శాఖ, పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా ఒప్పందం కుదుర్చుకున్నాయి?
    1. ఆంధ్ర విశ్వవిద్యాలయం
    2. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
    3. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం
    4. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం
36. టీ20ల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకోవడంతో పాటు వంద వికెట్లు తీసిన తొలి భారత క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పింది ఎవరు
    1. దీప్తి శర్మ 2. స్మృతి మంధన
    3. విరాట్ కోహ్లి 4. రోహిత్ శర్మ
37. దేశంలో ఎక్కువ ప్రైవేట్ కార్లు ఉన్న నగరంగా 23.1లక్షల ప్రైవేట్ కార్లతో ఏ నగరం ఈ ఘనత దక్కించుకుంది.
    1. ఢిల్లీ 2. మద్రాస్
    3. బెంగళూరు 4. హైదరాబాద్

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)2 | 2)1 | 3)3 | 4)1 | 5)3 | 6)3 |
| 7)2 | 8)4 | 9) 1 | 10)3 | 11)3 | 12)1 |
| 13)2 | 14)1 | 15)1 | 16)4 | 17)1 | 18)1 |
| 19)3 | 20)2 | 21)1 | 22)1 | 23)1 | 24)2 |
| 25)1 | 26)1 | 27)1 | 28)3 | 29)1 | |
| 30)3 | 31)2 | 32)3 | 33)2 | 34)4 | |
| 35)2 | 36)1 | 37)3 | | | |



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

## మోటమర్రి నరసింహారావుకు ఘన సన్మానం



వినుకొండ మేజర్ న్యూస్: జై వాసవి జై జై వాసవి నరసరావుపేట వాసవి సేవాసమితి సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా సేవ రత్న పురస్కార ప్రదానోత్సవం ఆదివారం వినుకొండకు చెందిన మోటమర్రి నరసింహారావు వాసవీ సేవా సమితి సిల్వర్ జూబ్లీ జిల్లా కమిటీ చైర్మన్ యిమ్మడిశెట్టి గోవర్ధన రావు కోశాధికారి ఐ విల్ రామకృష్ణారావు వినుకొండకు మోటమర్రి నరసింహారావు గృహానికి విచ్చేసి వారిని ఘనంగా సన్మానించి పురస్కారాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ యిమ్మడిశెట్టి గోవర్ధన రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సేవా కార్యక్రమాల్లో 25 సంవత్సరాలుగా నిమగ్నమైన సేవా తత్పరులకు 52మందికి సేవారత్న పురస్కారాన్ని అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పురస్కార గ్రహీత మోటమర్రి నరసింహారావు, వినుకొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు చెలంకూరి కోటేశ్వరరావు, విశ్వహిందూ పరిషత్ వినుకొండ అధ్యక్షులు గజవల్లి నాగ పవన్ కుమార్, కాకుమాను కోటేశ్వరరావు, వినుకొండ రెడ్‌క్రాస్ చైర్మన్ బెల్లంకొండ ప్రసాద్, కూకుట్ల సుధీర్, పొత్తూరి రాము తదితరులు పాల్గొని మోటమర్రి నరసింహారావుని అభినందించారు.

## ప్రపంచ కమ్యూనిస్టులకు మార్గదర్శకులు లెనిన్



దాచేపల్లి, మేజర్ న్యూస్:
ప్రపంచ కమ్యూనిస్టులకు మార్గదర్శకులు లేనిన్ అని, రష్యా సోషలిస్టు విప్లవంకు నాయకత్వం వహించిన వ్యక్తి కామ్రేడ్ విఐ లెనిన్ అని సిపిఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు.ఆదివారం నారాయణపురం సిపిఐ మండల కార్యాలయం నందు లెనిన్ 100వ వర్ధంతి సభ జరిగింది లెనిన్ చక్రపాటానికి బుర్రి కృష్ణారెడ్డి పి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ రష్యా కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించి సోవియట్ సోషలిస్ట్ యూనియన్ స్థాపించిన వ్యక్తి లెనిన్ అని అన్నారు కారల్ మార్క్స్ ఏంగిల్స్ సిద్ధాంతాన్ని అమలు చేసి ప్రపంచ కమ్యూనిస్టులకు మార్గదర్శకునిగా లెనిన్ ఉన్నారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమర వెంకటరావు వేముల వెంకటరెడ్డి ఎస్ కే గాలి షా రామయ్య నాసరయ్య కే నరసింహారావు టీ నాగయ్య నంద్యాల వెంకటేశు తమ్మిశెట్టి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి అసెంబ్లీ ఇంఛార్జ్‌గా గోదా వెంకట రమణ నియామకం



నరసరావుపేట మేజర్‌న్యూస్ జాతీయ జనసేనపార్టీ సత్తెనపల్లి అసెంబ్లీ ఇంఛార్జ్‌గా గోదా వెంకట రమణను జాతీయ జనసేన పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రీజియన్ కన్వీనర్ గోదా రమేష్‌కుమార్ నియమించారు. ఆదివారం సత్తెనపల్లిలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేష్ కుమార్ గోదా వెంకట రమణకు నియామకపు పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జరగబోవు ఎన్నికలలో 175అసెంబ్లీ నియోజకవర్గాల్లో 25పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఏపార్టీతో పొత్తులేకుండా జాతీయ జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుతో పోటీచేస్తుందని అన్నారు. త్వరలో జాతీయ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె.పవన్ కళ్యాణ్ అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తారని తెలిపారు.

# రాష్ట్రానికి దమ్మిడీ కూడా మేలు చేయని వైకాపా ఏలుబడి

### బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారంలో ప్రత్తిపాటి



చిలకలూరిపేట ,మేజర్ న్యూస్: ఐదేళ్లు పాలించి రాష్ట్రానికి దమ్మిడీ కూడా మేలు చేయని ఏకైక ప్రభుత్వంగా జగన్ ఏలుబడి చరిత్రలో మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. ఇచ్చిన హామీల్ని మరిచిపోయిన జగన్ కనీసం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల్నీ పూర్తి చేయకుండా రాష్ట్రాన్ని అభివృద్ధిలో దశాబ్దాలు వెనక్కు నెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2019 తర్వాత బాదుడే బాదుడు తప్ప పైసా ఆదాయం గానీ కొత్త ఉద్యోగాల కల్పన గానీ లేకుండా పోయాయన్నారు. జగన్ దెబ్బకు పొట్టకూటి కోసం లక్షలాది కుటుంబాలు, పొరుగు రాష్ట్రాలు, విదేశాలకు వలసబాట పట్టాల్సి వస్తోందని తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఈ ఉపాధి కష్టాలు తీర్చడానికి తొలి ప్రాధాన్యమిస్తామన్నారు. తెలుగుదేశం – జనసేన కూటమి పాలన అయిదేళ్లలో కనీసం 20లక్షలమంది ఉద్యోగాలు కల్పిస్తామని ఆయన హామీనిచ్చారు. చిలకలూరిపేట 32, 33, 34, 35 వార్డుల్లో ఆదివారం జరిగిన బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచారంలో జనసేన నేత తోట రాజా రమేష్‌తో కలిసి ప్రత్తిపాటి పాల్గొన్నారు. వైకాపా అరాచక పాలనతో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. సంక్షేమం మాటున వైకాపా సర్కారు చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనించాలని కోరారు. తెదేపా మేనిఫెస్టోలోని అంశాలను స్థానికులకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ బహిరంగ సభలో ప్రత్తిపాటి మాట్లాడుతూ ఐదేళ్లలో కనీసం పైసా కరెంటు ఛార్జీలు పెంచని తెలుగుదేశం పాలన ఎక్కడ? అడ్డదారుల్లో ప్రజలపై వేలకోట్ల రూపాయల కరెంటు బిల్లుల భారం మోపిన వైకాపా ఎక్కడో ప్రజలే అర్థం చేసుకుంటున్నారన్నారు. ఈ వాస్తవాలన్నీ దాచి రూపాయికి బటన్ నొక్కుతూ ప్రజల జేబుల్లో నుంచి 10 రూపాయలు కొట్టేస్తున్నారని గ్రహించాలన్నారు ప్రత్తిపాటి. తెలుగుదేశం – జనసేన కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ఈ దరిద్రం పోతుందని... కష్టాలు తీరతాయన్నారు ప్రత్తిపాటి. రాష్ట్రంలో జీవనాడిలాంటి పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలన్నా, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలన్నా, పెరిగిన ధరలు, పన్నుల నుంచి ఉపశమనం రావాలన్నా.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కొత్త సంక్షేమ పథకాలు అందాలన్నా చంద్రబాబుతో సాధ్యమని గుర్తుంచుకోవాలని సూచించారు ప్రత్తిపాటి.

# పల్నాడు రైతాంగాన్ని మోసం చేసిన ప్రభుత్వం: జీవి ఆంజనేయులు





మాచర్ల, మేజర్‌న్యూస్:
పల్నాడు జిల్లా రైతాంగాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేశారని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు. వరికపుడిశెల ప్రాజెక్టు ప్రాంతాన్ని జీవి ఆంజనేయులు, మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎర్రగొండపాలెం ఇన్చార్జ్ ఎరిక్సన్ బాబు, సిపిఐ నాయకులు మేకపోతుల శ్రీనివాసరెడ్డి, సిపిఎం నాయకులు హనుమంత రెడ్డి, జనసేన నాయకులు పులిహరి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల అనంతరం ఆరు నెలల లోపు టెంకాయ కొడితే విశ్వసనీయత అని, ఎన్నికలకు ఆరు నెలల ముందు టెంకాయ కొడితే మోసం అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు అన్న మాటలను గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా మరియు పల్నాడు జిల్లాలో వరికపూడిశెల ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చేసిన పనులు ప్రారంభోత్సవ టెంకాయ కొట్టడాన్ని మోసం చేయటం కదా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో వరికెపూడిశెల ప్రాజెక్టు ద్వారా పల్నాడు ప్రాంతంలోని ప్రతి ఎకరాకు నీరుఅందించక పోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రగల్భాలు పలికిన ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రాజకీయ సన్యాసానికి సిద్ధంగా ఉన్నారా, లేక మీ నాయకుడు మాదిరిగానే పల్నాడు ప్రజలని మోసం చేస్తారా, లేక సవాల్ కు కట్టుబడి ఉన్నారా అని ప్రశ్నించారు. కొన్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి అట్టహాసంగా వరికిపూడిశెల ప్రాజెక్టు పనులు ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించి ప్రతిపక్షాలపై ఆరోపణలకే సమయం కేటాయించిన ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసి 68రోజులు గడుస్తున్నప్పటికీ కనీసం తట్ట మట్టి వేయడానికి కూడా తీరిక దొరకలేదా కాంట్రాక్టర్ దొరకలేదా పల్నాడు ప్రజలకు తెలియజేయాలన్నారు. మరొక్కసారి తమకు అవకాశం ఇస్తే ప్రాజెక్టు పూర్తి చేస్తా పొలాలు తడుపుతా అంటూ మాయ మాటలు చెప్పడానికి వైసీపీ నాయకులు సిద్ధంగా ఉన్నారని పల్నాడు ప్రజలు విజ్ఞతతో గమనించాలని కోరారు. పల్నాడు ప్రాంత రహదారులన్నీ గుంతల మయంగా మారాయి దీని గురించి పట్టించుకునే నాథుడే లేడు ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారన్నారు. జగన్ ను ఇంటికిపంపించటానికి పల్నాడు ప్రజలతోపాటు రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి రాష్ట్ర రైతు సంఘం నాయకులు జనసేన పార్టీ నాయకులు బూస రామాంజనేయులు, నక్షత్రపు ప్రసాదు, నాయకులు, కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## వరికపూడిసెల పై చిత్తశుద్ధి కలిగిన పార్టీ బిజెపి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:
ముఖ్యమంత్రి వరికపూడిసెల నిర్మాణానికి కెఆర్‌బిఎం అనుమతి కావాలా ? లేదా అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి కోటేశ్వరరావు యాదవ్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా గుమ్మడి కోటేశ్వరరావు మాట్లాడుతూ వరికపూడిసెల నిర్మాణంపై తెలంగాణ ప్రభుత్వం కెఆర్‌బిఎంకి ఫిర్యాదు చేస్తాం అని పత్రికలలో రావడం జరిగిందని, దీనిపై ఈ రాష్ట్రప్రభుత్వం యే నిర్ణయం తీసుకుందో ప్రజలకు తెలియ చేయాలని బిజెపి తరుపున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. వరికపూడిసెల పై టిడిపి పార్టీ వి ఎన్నికల స్టంట్ మరియు చిత్తశుద్ధి లేని యాత్రలు అని అన్నారు. మాచర్ల ఎమ్మెల్యే మరియు వైఎస్సార్సీపీ నాయకులు వరికపూడిసెల నిర్మాణంపై ప్రతి నెల సమీక్ష చేస్తాం అని అన్నారని, శంఖుస్థాపన చేసి రెండు నెలలు దాటిందని ఎన్ని సార్లు సమీక్ష చేశారో వాటి వివరాలు ప్రజలకు తెలియ చేయాలని డిమాండ్ చేశారు.
వరికపూడిసెల పై చిత్తశుద్ధి కలిగిన పార్టీ ఏదైనా ఈ రాష్ట్రంలో ఉన్నది అంటే అది బిజెపి మాత్రమే అని, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అడిగిన వెంటనే వరికపూడిసెలకు కావలసిన అటవీశాఖ అనుమతులు మంజూరు చేయడం జరిగింది అని అన్నారు.
ఈ కార్యక్రమంలో బిజెపి మాచర్ల అసెంబ్లీ కన్వీనర్ గుమ్మడి నాసరయ్య, మాచెర్ల పట్టణ అధ్యక్షులు ఒర్సు క్రాంతి కుమార్, మాచెర్ల మండల అధ్యక్షులు బ్రహ్మ య్యా తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మండపం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పిఆర్కె



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణం శ్రీ నగరేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులను ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం పరిశీలించారు. అనంతరం స్లాబ్ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నగరేశ్వరస్వామి ఆలయంలో నూతన కళ్యాణ మండపం ఏర్పాటు చేయడం ఆనందదాయకం అని అన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బోయ రఘురామిరెడ్డి, జడ్పిటిసి మల్లుస్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ తురక కిషోర్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరు నరసింహారావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మరుమాముల శ్రీనివాస శర్మ వార్డు కౌన్సిలర్లు పోలా శ్రీనివాసరావు, గట్ల అరుణ కోటిరెడ్డి, తదితర పార్టీ నాయకులు ఉన్నారు .